క్లుప్తంగా

కనకదుర్గమ్మకు పూజలు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

కొయ్యలగూడెం: దసరా మహోత్సవాల్లో భాగంగా నరసన్నపాలెం కనకదుర్గమ్మ ఆలయంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు తోట జయబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో బుధవారం ఎమ్మెల్యే బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పోలవరం నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ అర్చకులు లక్ష్మణాచార్యులు ఎమ్మెల్యే చేత ప్రత్యేక పూజలను నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మధ్యాహ్నపు యేసు, కొప్పుల హరిబాబు, కాకర్ల సాయి, కొప్పుల వెంకటేశ్వర, కేదాసు రామకృష్ణ పాల్గొన్నారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే తలారికి ఆహ్వానం



తలారికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఆలయ ఈఓ

ద్వారకాతిరుమల: శ్రీవారి ఆశ్వయుజమాస దివ్య బ్రహ్మోత్సవాలకు విచ్చేయండంటూ గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావును ఆలయ ఈఓ వేండ్ర త్రినాధరావు బుధవారం ఆహ్వానించారు. ముందుగా ఎమ్మెల్యే తలారిని దేవరపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఈఓ మర్యాద పూర్వకంగా కలిశారు. తలారికి శ్రీవారి శేషవస్త్రాన్ని కప్పి, బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఈనెల 24న ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలు 29 వరకు జరుగుతాయని, అందులో భాగంగా 26వ తేదీ రాత్రిన శ్రీవారి తిరుకల్యాణం, 27న రథోత్సవం వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఈఓ పేర్కొన్నారు.

చేతి పంపులు ప్రారంభం



చేతి పంపులను ప్రారంభించిన జెడ్పీటీసీ బాబ్జి

జంగారెడ్డిగూడెం రూరల్: పునరావాస కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి అన్నారు. తాడువాయి పంచాయతీ పరిధిలోని పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాస కాలనీలో జెడ్పీ నిధులు రూ.7.50 లక్షలతో 3 మంచి నీటి బోర్ల పనులు చేపట్టి పూర్తి చేశారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, ఎంపీపీ కొదమ జ్యోతి మంచినీటి చేతి పంపులను ప్రారంభించారు. కాలనీలో నీటి కొరతను తీర్చిన జెడ్పీటీసీ బాబ్జికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. తహసీల్దార్ స్లీవ జోజి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, కఠారి సీతారాంబాబు పాల్గొన్నారు.

నిప్పులగుండం తొక్కిన భక్తులు



నిప్పులగుండాన్ని తొక్కుతున్న భవానీ దీక్షాధారులు

ద్వారకాతిరుమల: గుండుగొలనుకుంటలో కొలువైన శ్రీ కండిగలమ్మ అమ్మవారు, పోతురాజు స్వామివారి ఆలయం వద్ద బుధవారం రాత్రి నిప్పులగుండాన్ని నిర్వహించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ నిప్పుల గుండంలో కుంకుళ్లమ్మ, భవానీ దీక్షాదారులతో పాటు, పలువురు భక్తులు పాల్గొన్నారు. చిలుకూరి ధర్మారావు భక్తులకు అమ్మవారి ప్రసాదాలను అందజేశారు.

ప్రభుత్వ భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలి



నిప్పులగుండాన్ని తొక్కుతున్న భవానీ దీక్షాధారులు

కొయ్యలగూడెం: ప్రభుత్వ కార్యాలయాల భవనాల నిర్మాణం వెంటనే పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని ఎంపీడీవో ఆర్ బేబీ శ్రీలక్ష్మి అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. బుధవారం అచ్యుతాపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న సచివాలయ భవనం అదేవిధంగా వైఎస్సార్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలను అధికారులతో కలిసి సందర్శించారు. మూడు కార్యాలయాలు అసంపూర్తిగా నిలిచి ఉండడం పట్ల అధికారులను కాంట్రాక్టర్లను ప్రశ్నించారు. సుమారు రూ.కోటి ఇరవై లక్షలతో నిర్మిస్తున్న భవనాలు వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే తెల్లం బాలరాజుతో మాట్లాడి సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తానని ఆమె హామీ ఇచ్చారు. ముఖ్యంగా విద్యుత్తు సరఫరా కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిందిగా ఆ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చిక్కాల దుర్గాప్రసాద్, ఎంపీటీసీ మందపాటి కుమారి, రాష్ట్ర హిస్టరీ కార్పొరేషన్ డైరెక్టర్ సీహెచ్ మంగతాయారు అధికారులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం



కొయ్యలగూడెం: సీతంపేటలో రోగులకు మందుల కిట్లు పంపిణీ చేస్తున్న పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, ప్రజాప్రతినిధులు



ద్వారకాతిరుమల: రాళ్లకుంటలో వృద్ధురాలికి కంటి పరీక్షలు చేయిస్తున్న గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు



జంగారెడ్డిగూడెం: ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్యపరీక్షలు చేయించుకుంటున్న చింతలపూడి ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా

కొయ్యలగూడెం: రాష్ట్ర ప్రజల అభివృద్ధితో పాటు వారి ఆరోగ్య సంరక్షణకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. బుధవారం సీతంపేట సచివాలయం వద్ద తహసీల్దార్ పాశం నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష మంచి ఫలితాలను ఇస్తుండడం సంతోషదాయకమన్నారు. పథకాలతో లబ్ధి పొందిన ప్రజలు వచ్చే సార్వత్రిక ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. వైద్య శిబిరంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, ఎంపీపీ గంజిమాల రామారావుతో కలిసి బాలరాజు రోగులకు మందులు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు, స్టేట్ ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజి మాలాదేవి, సర్పంచ్ తోటకూర పద్మావతి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు తోట జయబాబు, తోటకూర శ్రీనివాస్, కొప్పుల మధుబాబు, తార్పిరెడ్డి సత్యనారాయణ, నెర్సుకుమార్ రాజు, సూపర్‌వైజర్ ఎం.వెంకాయమ్మ పాల్గొన్నారు.

పేదల చెంతకు కార్పొరేట్ వైద్యం

ద్వారకాతిరుమల: పేదల చెంతకు కార్పొరేట్ వైద్యం తెచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. మండలంలోని రాళ్లకుంట గ్రామంలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్షలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే తలారి ముందుగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శన స్టాల్‌ను సందర్శించారు. అనంతరం వైద్య శిబిరంలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే తలారి మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ ఆస్పత్రులు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందినట్టు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, ద్వారకాతిరుమల సొసైటీ ఛైర్‌పర్సన్ గుర్రాల లక్ష్మణ్, శ్రీవారి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యుడు మానుకొండ సుబ్బారావు, కొమ్మర వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తాండ్ర సురేష్, సర్పంచ్ మానుకొండ మణి, ఎంపీటీసీ మానుకొండ కన్నయ్య, కేవీఆర్, పార్టీ రాళ్లకుంట గ్రామ కమిటీ అధ్యక్షుడు ముచ్చే కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఆరోగ్య విప్లవం

జంగారెడ్డిగూడెం: రాష్ట్రంలో ఆరోగ్య విప్లవం జరుగుతోందని ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా పేర్కొన్నారు. బుధవారం స్థానిక సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 10వ సచివాలయం పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజలను కన్న బిడ్డల్లా చూసుకుంటున్నారని, ఎప్పుడూ ఎవరూ ఊహించని పథకాలు అమలు చేస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. మారుమూల గ్రామాలకు సైతం వైద్య సేవలు అందించి ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న కృషిచేస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కేవలం మన రాష్ట్రంలోనే అమలవుతుందన్నారు. వేల కోట్ల రూపాయలు ఖర్చుచేసి ప్రభుత్వం పేదలందరికీ ఉచితంగా వైద్యం అందజేస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, వైస్ ఛైర్మన్‌లు ముప్పిడి అంజి, కంచర్ల వాసవీరత్నం, వైఎస్సార్ సీపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు చిటికెల అచ్చిరాజు, స్థానిక కౌన్సిలర్‌లు మానవత మూర్తి, నేట్రు సుబ్బలక్ష్మి, బత్తిన చిన్న, నేట్రు గణేష్, వందనపు వెంకటేశ్వరరావు, స్థానిక కౌన్సిలర్‌లు, కమిషనర్ పి.భవానీ ప్రసాద్, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ బేబీ కమల ఐసీడీఎస్ అధికారులు, సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఏ.పోలవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష

జంగారెడ్డిగూడెం రూరల్: ఏ.పోలవరం గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్య శిబిరంలో వైద్యులు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ కొదమ జ్యోతి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న మెరుగైన వైద్య సేవలను వినియోగించుకుని ప్రజలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించాలన్నారు. సర్పంచ్ బుద్దాల సీతారామరాజు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, వైఎస్సార్‌సీపీ డాక్టర్స్ వింగ్ జిల్లా కార్యదర్శి కఠారి సీతారాంబాబు, మాజీ సర్పంచ్ బుద్దాల సత్యనారాయణ పాల్గొన్నారు. అలాగే కేతవరంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ, కొదమ జ్యోతి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, వైస్ ఎంపీపీ నరెడ్ల బుజ్జిబాబు, సర్పంచ్ వరదా వెంకట సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

యవదల్లిలో ఆరోగ్య సురక్ష

లింగపాలెం: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ప్రజలకు వరమని వైస్ ఎంపీపీ మట్టా సురేష్ అన్నారు. యడవల్లి గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సర్పంచ్ కట్టుబోయిన రమేష్ ప్రారంభించారు. ప్రజా ఆరోగ్యానికి సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి అధిక ప్రాధాన్యతను ఇస్తుండడం అభినందనీయమని మాజీ ఏఎంసీ చైర్మన్ మందలపు సాయిబాబు అన్నారు. రోగులకు మందులు పంపిణీ చేశారు. తహసీల్దార్ మురళీకృష్ణ, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత ముసునూరి వెంకటేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు కొఠారి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురంలో...

చింతలపూడి: పేదలు ఆరోగ్యంగా ఉండాలన్న సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని తహసీల్దార్ కృష్ణజ్యోతి పేర్కొన్నారు. వెంకటాపురం గ్రామ సచివాలయంలో సర్పంచ్ చేపూరి సాయికుమారి ఆధ్వర్యంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

జలపవారిగూడెంలో జగనన్న ఆరోగ్య సురక్ష

కామవరపుకోట: అంకాలమ్మపాడు గ్రామ పంచాయతీ జలపావారిగూడెంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. రోగులకు బీపీ, షుగర్, గుండె, కిడ్నీ, కంటి అనేక వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. జెడ్పీటీసీ కడిమి రమేష్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మిడత రమేష్ బాబు, సర్పంచ్ చొక్కా స్వర్ణ, ఉప సర్పంచ్ కిసరి శ్రీహరి రెడ్డి, ఎంపీటీసీ గోరిక క్రాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

వల్లంపట్లలో...

టి.నరసాపురం: జగనన్న సురక్ష కార్యక్రమం గ్రామీణ ప్రాంత నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతుందని వైఎస్సార్‌సీపీ నాయకుడు, పామాయిల్ ఓఈఆర్ కమిటీ సభ్యులు తుమ్మూరి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని వల్లంపట్ల గ్రామంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు అందించారు. సర్పంచ్ తుమ్మూరి మాధవీ లత శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ గాది రాజేంద్రప్రసాద్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి టి.రామకృష్ణ, డీఎల్‌పీవో ఎండీ రజావుల్లా, ఎంపీడీవో మంగాకుమారి తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం



బుట్టాయగూడెం: సీతప్పగూడెంలో ఆరోగ్య సురక్షలో మందులు పంపిణీ చేస్తున్న పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

బుట్టాయగూడెం: పేదలకు మెరుగైన వైద్యసేవలను అందించాలనే సంకల్పంతో దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష చేపట్టారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. మండలంలోని సీతప్పగూడెం సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే బాలరాజు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష గిరిజన ప్రాంత ప్రజలకు ఒక వరంలా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని వైద్యసేవలు పొందాలని కోరారు.

రైతుభరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్ భవనాల ప్రారంభం

మండలంలోని కాపవరం సమీపంలో నిర్మించిన రైతుభరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్ భవనాలను ఎమ్మెల్యే తెల్లం బాలరాజు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని రకాల ప్రభుత్వ సేవలను గ్రామాల్లోని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ కారం శాంతి, జెడ్పీటీసీ మొడియం రామతులసి, సర్పంచ్ సరియం లక్ష్మి, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు, ఎంపీటీసీ మొడియం వెంకమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు అల్లూరి రత్నాజీరావు, కోఆప్షన్ సభ్యులు ఎస్‌కే బాజీ, ఉప సర్పంచ్ సరియం చెల్లయ్య, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, తహసీల్దార్ ఎస్. శారా శాంతి, ఈఓపీఆర్‌డీ ఎం. శ్రీహరి, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో మేరీ కేథరిన్, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ డీఈ జొనాథన్, తదితరులు పాల్గొన్నారు.



చింతలపూడి: విశేషాలంకరణలో విశ్వనాథ మఠంలోని రాజరాజేశ్వరీ మాత



పోలవరం: చిన రామాలయంలో మహాలక్ష్మి అలంకరణలో అమ్మవారు



జంగారెడ్డిగూడెం: రూ.54 లక్షల కరెన్సీ నోట్లతో వాసవీ మాత అలంకరణ



కుక్కునూరు: గణేష్‌నగర్‌లో శ్రీమహాలక్ష్మి అవతారంలో దుర్గమ్మ



జంగారెడ్డిగూడెం: అన్నపూర్ణా దేవి అలంకరణలో నూకాలమ్మ

మహాలక్ష్మీ.. నమోస్తుతే



కొయ్యలగూడెం: శ్రీమహాలక్ష్మి అలంకరణలో కనకదుర్గమ్మ



బుట్టాయగూడెం: రెడ్డిగణపవరంలో బతుకమ్మల ఊరేగింపు



ద్వారకాతిరుమల: మహాలక్ష్మి దేవిగా వాసవీ మాత దర్శనం



టి.నరసాపురం: మహాలక్ష్మిగా పూజలందుకున్న కనకదుర్గమ్మ

సిరుల తల్లి.. మహాలక్ష్మిగా అమ్మవారు పూజలందుకున్నారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారిని మహాలక్ష్మిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జంగారెడ్డిగూడెం గ్రామ దేవత గంగానమ్మ తల్లి మహాలక్ష్మిగా భక్తులకు దర్శనమిచ్చింది. రూ.2 కోట్ల కరెన్సీ నోట్లతో అమ్మవారిని అలంకరించారు. వాసవీ మాత ఆలయంలో అమ్మవారిని రూ.54 లక్షల విలువగల కరెన్సీ నోట్లతో అలంకరించంగా పాత ఆంధ్రాబ్యాంకు వీధిలోని శ్రీ విజయదుర్గ ఆలయాన్ని రూ. 15లక్షలతో అలంకరించారు. నూకాలమ్మ అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. 108 కిలోల బియ్యంతో అమ్మవారికి బియ్యాభిషేకం నిర్వహించారు. శ్రీవారి క్షేత్ర దేవతగా విరాజిల్లుతోన్న శ్రీ కుంకుళ్లమ్మ అమ్మవారు మహాలక్ష్మి దేవిగా దర్శనభాగ్యాన్ని కల్పించారు. గ్రామాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా సాగాయి. బుట్టాయగూడెంలోని రెడ్డిగణపవరంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.

– సాక్షి, నెట్‌వర్క్

సీఎం జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి



దేవులపల్లిలో సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే ఎలీజా

జంగారెడ్డిగూడెం: రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆలపాటి గంగా భవానీ కళ్యాణ మండపంలో పట్టణంలోని వలంటీర్లు, గృహసారథులకు వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమానికి సంబంధించి ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏమి కావాలో తెలుసుకుని జగనన్న అదే అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. అన్ని పథకాలు ప్రజలందరికీ అందాలంటే జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలన్నారు. నవంబర్ 1 నుంచి డిసెంబర్ 10 వరకు వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. వలంటీర్లు, గృహసారథులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి జగనన్న అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి వివరించాలన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, వైస్ ఛైర్మన్లు ముప్పిడి అంజి, కంచర్ల వాసవీరత్నం, వైఎస్సార్ సీపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు చిటికెల అచ్చిరాజు, పట్టణ సచివాలయాల కన్వీనర్ చలమాల శ్రీనివాస్, పాములపర్తి శ్రీనివాస్, బత్తిన చిన్న, వందనపు వెంకటేశ్వరరావు, షేక్ అక్బర్, కాసర సోమిరెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే లక్ష్యంగా పాలన

జంగారెడ్డిగూడెం రూరల్: పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. మండలంలోని దేవులపల్లి గ్రామంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఎలీజా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో ప్రతి కుటుంబంలో లబ్ధి చేకూరిందన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కరించే దిశగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దోరేపల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, ఎంపీపీ కొదమ జ్యోతి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, ఎంపీటీసీ ప్రగడ వెంకటలక్ష్మి, సచివాలయాల మండల కన్వీనర్ గురజాల పార్థసారథి, వైఎస్సార్ సీపీ డాక్టర్స్ వింగ్ జిల్లా కార్యదర్శి కఠారి సీతారాంబాబు, ప్రగడ సోంప్రకాష్ పాల్గొన్నారు.

మహిళలపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు

జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి



పోలీసు వందనం స్వీకరిస్తున్న ఎస్పీ మేరీ ప్రశాంతి

బుట్టాయగూడెం: బుట్టాయగూడెం పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి తనిఖీ చేశారు. బుధవారం స్టేషన్‌కు వచ్చిన ఎస్పీ స్టేషన్‌లో రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలను సీఐ బి.వెంకటేశ్వరరావు, ఎస్సై వెంకన్నల నుంచి తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా స్టేషన్‌ను పరిశీలించినట్లు చెప్పారు. జిల్లాలో శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. యువత గంజాయి, మాదక ద్రవ్యాలు వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. అలాగే మహిళలపై దాడుల జరిగితే ఉపేక్షించబోమన్నారు. ఇప్పటికే ఏలూరులో జరిగిన యాసిడ్ దాడి ఘటనలో నిందితులను త్వరితగతిన అరెస్టు చేయడంతో పాటు, జీవిత ఖైదు పడేలా చేశామన్నారు. మహిళలపై ఎవరు దాడులకు పాల్పడినా ఇదే రీతిలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తొలుత సిబ్బంది ఎస్పీకి గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో ఎస్పీతోపాటు సీఐ బి.వెంకటేశ్వరరావు, ఎస్సై వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

కలప అక్రమ రవాణా ట్రాక్టర్ పట్టివేత

బుట్టాయగూడెం(జీలుగుమిల్లి): జీలుగుమిల్లి మండలం చిర్రివారిగూడెం సమీపంలో అక్రమంగా జామాయిల్ బాదులు రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను ఫారెస్టు అధికారులు, గ్రామస్తులు బుధవారం పట్టుకున్నారు. అక్రమ రవాణా జరుగుతున్నట్లు అందిన సమాచారంతో ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు.

వైఎస్సార్ జలకళ మోటార్ల పంపిణీ



రైతులకు వైఎస్సార్ జలకళ మోటర్లు అందజేస్తున్న జెడ్పీటీసీ రమేష్

కామవరపుకోట: సన్న, చిన్నకారు రైతులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వైఎస్సార్ జలకళ మోటార్లను మండలంలోని రైతులకు బుధవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో జెడ్పీటీసీ కడిమి రమేష్ అందజేశారు. రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందని ఉద్దేశంతో ప్రభుత్వం, రైతులకు ఈ విధమైన ఖర్చు లేకుండా ప్రభుత్వం ఉచితంగా బోర్లు తవ్వి, మోటర్లు అందజేయడం హర్షణీయమని అన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మిడతా రమేష్ బాబు, సర్పంచ్ కర్రిపోతూ అనూష, ఉప సర్పంచ్ మేడూరు రంగబాబు, రాష్ట్ర ముతరాస సంఘ డైరెక్టర్ చుక్కల శ్రీనివాస్, ఎంపీడీవో కంతేటి శ్రీదేవి, ఏపీవో నాగరాజు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే బాలరాజు పర్యటన

వేలేరుపాడు: మండలంలో గురువారం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పర్యటిస్తారని వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. ఉదయం 9 గంటలకు నార్లవరం సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని బాలరాజు ప్రారంభిస్తారన్నారు. అనంతరం 10 గంటలకు రామవరం, 11 గంటలకు మేడేపల్లి నూతన సచివాలయం, ఆర్‌బీకే భవనాలను ఎమ్మెల్యే ప్రారంభిస్తారన్నారు. అనంతరం మేడేపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తారన్నారు.